

దుర్గమ్మగా వరంగల్ భద్రకాళి
5

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 176 బుధవారం 1 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## త్వరలోనే నిజానిజాలు

### నన్ను ఏమైనా చేసుకోండి... మా వాళ్లను వేధించవదు

: టీవీకే చీఫ్ విజయ్ భావోద్వేగ వీడియో

ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన

త్వరలోనే బాధితులను స్వయంగా కలుస్తానని వెల్లడి



2లో.

## గాజా శాంతికి ట్రంప్ ప్లాన్... స్వాగతించిన ప్రధాని మోదీ

గాజా యుద్ధం ముగింపునకు ట్రంప్ 20 సూత్రాల ప్లాన్

ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోదీ

హమాస్ ఒప్పుకుంటే 72 గంటల్లో బందీల విడుదల

తిరస్కరిస్తే ఇజ్రాయెల్‌కు పూర్తి స్వేచ్ఛ ఇస్తామని ట్రంప్ హెచ్చరిక

గాజాలో తాత్కాలిక ప్రభుత్వం, అంతర్జాతీయ పర్యవేక్షణ

ట్రంప్ ప్లాన్‌కు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మద్దతు



2లో.

# ధాన్యం సేకరణకు భారీ లక్ష్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ /సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):** ఈ ఖరీఫ్ సీజన్‌లో అత్యధికం గా ధాన్యం సేకరణకు సిద్ధమవుతున్నాయని, సేకరణ లక్ష్యాల ను అత్యవసరంగా సవరించాలని, డెలివరీ నిబంధనలను సడలించాలని, అదనపు నిల్వ, రవాణా సౌకర్యాలను కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యం గా ఉందని, ఇది తెలంగాణ చరిత్రలో అప్పటి వరకు లేదని దేశంలోని ఏ రాష్ట్రంలో లేనంత అత్యధికమని, గత ఏడాది రికార్డు 67 లక్షల మెట్రిక్ టన్నులు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 45-50 ఎల్ఎంటిలు సన్నటి వరి మరియు 30-35 ఎల్ఎంటిలు ముతక ధాన్యం సేకరించనున్నామని ఆయన వివరించారు. క్వింటాలు ధాన్యానికి రూ.2,389 కనీస మద్దతు ధర (సుమారు రూ.2,400 వరకు) నిర్ణయించిన తర్వాత, 80 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు దాదాపు రూ.20,000 కోట్లు వ్యయం అవుతుందని, బోనస్ చెల్లింపులు,రవాణా ఖర్చులతో, ఖర్చు రూ.24,000 నుంచి రూ.26,000 కోట్ల మధ్య పెరుగుతుందని వివరించారు. దేశంలో ఒకే పంట వరి పంట కోసం ఖర్చు చేయాల్సిన అత్యధిక మొత్తం ఇది అని ఆయన అన్నారు. కెఎంఎస్ 2024-25 కోసం కస్టమ్ మిల్డ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ గడువును నవంబర్ 12 వరకు పొడిగిస్తూ, పార్బాయిల్డ్ రైస్‌గా మాత్రమే సరఫరాను తప్పనిసరి చేస్తూ జారీ చేసిన ఉత్తర్వుపై ఉత్తమ్ కుమార్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ముడి బియ్యం మార్పిడికి ఖరీఫ్ వరి మరింత అనుకూలంగా ఉంటుందని. అందుబాటులో ఉన్న స్టాక్‌లో 7.80 లక్షల మెట్రిక్ టన్నులు ముడి బియ్యం మిల్లర్ల వద్ద ఉన్నాయి, మిగతా 2లో...



## పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించండి

- వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం..
- నిర్మలా సీతారామన్ కు వివరించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు

**ఢిల్లీ /సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మిగతా 2లో...


## హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

- ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
- ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట/సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో మిగతా 2లో...



## హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్



**హైదరాబాద్/సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగేండ్లుగా ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సజ్జనార్‌ను.. మూడు రోజుల క్రితం ప్రభుత్వం హైదరాబాద్ సీపీగా బదిలీ చేసింది. ఇప్పటి వరకు సీపీగా ఉన్న సీవీ ఆనంద్‌ను హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ట్రాన్స్‌ఫర్ చేసింది. దీంతో మంగళవారం ఉదయం సీపీ కార్యాలయంలో ప్రత్యేక పూజల అనంతరం సీవీ ఆనంద్ నుంచి సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు.

## ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన

హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు



2లో.

# దేశం గర్వపడేలా ఆడావు

## తిలక్ వర్మకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంస

### సీఎంకు బ్యాట్‌ను బహుకరించిన క్రికెటర్

**హైదరాబాద్,/సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):** ఆసియా కప్ 2025 ఫైనల్లో వీరోచిత ఇన్నింగ్స్‌తో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని అందించిన తెలుగు తేజం తిలక్ వర్మను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని తిలక్ వర్మ, కోచ్ సలామ్ బయాచ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసిన సీఎం తిలక్ వర్మను సత్కరించారు. క్రికెట్ బ్యాట్, తన జెర్సీ సహా క్యాప్‌ను ముఖ్యమంత్రికి తిలక్ వర్మ బహుకరించాడు. తిలక్ వర్మ బహుకరించిన బ్యాట్‌తో రేవంత్ రెడ్డి తన కార్యాలయంలోనే షాడో బ్యాటింగ్ చేసి అలరించారు. మిగతా 2లో...



## కిటకిటలాడుతున్న ఆర్టీసీ బస్సులు

సొంతూళ్ళకు సొంత వాహనాల్లోనే

రైళ్లలో జనరల్ కంపార్ట్‌మెంట్ తిప్పలు

సరదా దసరా కోసం మారిన ట్రెండ్

ఒకేరోజు గాంధీజయంతి, విజయదశమి

పండుగజోష్ అడ్జెస్ట్‌మెంట్

2లో.

# త్వరలోనే నిజానిజాలు

**చెన్నై:/సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):** కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా.? స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం" అని అన్నారు. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్‌లో నిర్వహించిన విజయ్ రాజకీయ ర్యాలీకి పెద్ద ఎత్తున అభిమానులు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోగా.. 83 మందికి పైగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన తమిళనాడు పోలీసులు ఇప్పటివరకూ ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఘటనపై విచారణ పూర్తి అయ్యే వరకూ విజయ్ ఎలాంటి ర్యాలీలు చేయకుండా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వాలని బాధిత కుటుంబసభ్యులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

# గాజా శాంతికి ట్రంప్ ప్లాన్... స్వాగతించిన ప్రధాని మోదీ

**ఢిల్లీ/సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):**
గాజాలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన శాంతి ప్రణాళికను భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ప్రతిపాదన పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలకు దీర్ఘకాలిక శాంతి, భద్రతను అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలో సుస్థిరతకు ఈ ప్లాన్ దోహదపడుతుందని పేర్కొన్నారు.మంగళవారం వైట్‌హౌస్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అయిన అనంతరం ట్రంప్ ఈ 20 సూత్రాల శాంతి ప్రణాళికను అధికారికంగా వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "గాజా వివాదాన్ని ముగించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సమగ్ర ప్రణాళికను మేం స్వాగతిస్తున్నాం. ఇది పాలస్తీనా, ఇజ్రాయెల్ ప్రజలతో పాటు పశ్చిమాసియా ప్రాంతానికి దీర్ఘకాలిక శాంతి, భద్రత, అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది" అని ఆయన తన పోస్టులో తెలిపారు. ట్రంప్ చొరవకు అందరూ మద్దతివ్వాలని ఆయన కోరారు.

# కిటకిటలాడుతున్న ఆర్టీసీ బస్సులు

## సొంతూళ్ళకు సొంత వాహనాల్లోనే

**హైదరాబాద్ /సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):**
దసరా వేడుకల్ని సరదాగా గ్రామాల్లో చేసుకొనేందుకు గ్రేటర్ హైదరాబాద్ ప్రజలు సొంతూళ్లకు పయనమవుతున్నారు. ఏటా ఆర్టీసీ బస్సుల్లో అధికంగా ఊర్లకు వెళ్లే ప్రయాణీకులు ఈ సారి కాస్త తటపటాయిస్తున్నారు. అయితే ఉచిత ప్రయాణం కారణంగా మహిళలు మాత్రం ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేస్తున్నారు. రద్దీకి తగినట్టు ఉచిత బస్సుల సంఖ్యను మాత్రం ఆర్టీసీ అధికారులు పెంచలేదు. స్పెషల్ బస్సుల్లో 'మహాలక్ష్మి' ఆధార్ చెల్లదంటూ బోర్డులు పెట్టారు. మరోవైపు రైళ్లలోనూ రిజర్వేషన్ల సమస్య ఉంది. తెలంగాణ ప్రాంతంలో రైలుమార్గం పరిమితం కావడంతో వాటిలో ప్రయాణించేవారి సంఖ్యా అలాగే ఉంది. అయితే ఆయా రూట్లలో రద్దీకి అనుగుణంగా రైల్వే అధికారులు జనరల్ బోగీల సంఖ్య పెంచలేదు.

దీనితో జనరల్ కంపార్ట్‌మెంట్లు కిటకిటలాడుతున్నాయి. ఈ ఏడాది దసరాకు వాతావరణం ఏమాత్రం సహకరించకపోవడంతో ప్రజల్లో పెద్దగా పండుగ మూడ్ కనిపించట్లేదు. భారీ వర్షాలతో గ్రామాల్లో వైరల్ జ్వరాలు, రోడ్లు కొట్టుకుపోవడం, వాగులు, వంకలు పొంగి పొర్లడం వంటి ఘటనలు సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి. మరోవైపు దసరా పండుగ రోజే గాంధీ జయంతి కూడా రావడంతో గ్రామీణంలో ఉత్సాహం తగ్గింది. ఆరోజు మద్యం, మాంసం దుకాణాలు బంద్ ఉండటంతో పండుగ జోష్‌ను ఒకరోజు వెనక్కి లేదా ఒకరోజు ముందుకు జరపుకోవాలని గ్రామాల్లో తీర్మానాలు చేస్తున్నారు. గ్రామాల్లో దేవాలయాలు ముస్తాబయ్యాయి. వాహనపూజలు, జమ్మి చెట్లకు పూజ (బంగారం), పాలపిట్టల దర్శనాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..ల్గ÷తుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేడని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. ఢిల్లీకి మూటలు కట్టడానికి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకోవడానికి, బీహార్ ఎన్నికలకు పంపడానికి పైసలు ఉన్నాయి గాని.. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడానికి పైసలు లేవు. గోదారి నీళ్లు కాళేశ్వరం ద్వారా కాలువల్లో పారుతుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ ప్రజలను ఇంత దగా చేస్తుందని, ఇంత మోసం చేస్తుందని ప్రజలకు వివరించాలి అని హరీశ్‌రావు చెప్పారు.

# బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్

**హైదరాబాద్,/సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీ.వీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి బదిలీల్లో ఆయనను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్ నియమితులయ్యారు.

## పూర్వోదయ పథకం కింద

# ఏపీకి నిధులు కేటాయించండి

**ఢిల్లీ /సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):**
తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు.దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం






కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్ట్‌పై చర్చించినట్లు సమాచారం. ఏపీలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. సమారు 40 నిమిషాలపాటు సమావేశం కొనసాగింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఏపీకి అండగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ధ్వంసమైన ఆర్థికవ్యవస్థను కేంద్రం అండతో పునరుద్ధరిస్తున్నామని అమిత్‌షాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. సీఎంతో పాటు భేటీకి కేంద్ర మంత్రుల రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని హాజరయ్యారు. అంతకుముందు జలవనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను వీరు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు తెలిపారు. అనంతరం సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో జరిగిన సీఐఐ సదస్సులో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. లాజిస్టిక్స్, డీప్ టెక్నాలజీ, ప్రాడెక్టు పర్ఫెక్షన్ లాంటి కీలకమైన లక్ష్యాలను పెట్టుకున్నామని వివరించారు. సమీకృత అభివృద్ధి అనేది ఇప్పుడు ఓ నినాదం.. పీ-4 ద్వారా సమీకృత అభివృద్ధి సాధ్యం అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ధాన్యం సేకరణకు భారీ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

అయితే 1.67 ఎల్ఎంటిల వరి (1.13 ఎల్ఎంటిల బియ్యానికి సమానం) బాయిల్డ్ రైస్ మిల్లర్ల వద్ద ఉంది. లభ్యతను బట్టి ముడి, బాయిల్డ్ రైస్ రెండింటినీ డెలివరీ చేయడానికి అనుమతి ఇవ్వాలని, బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని రబీ సీజన్‌కు మార్చాలని మేము కేంద్రాన్ని అభ్యర్థిస్తున్నాము' అని ఆయన వివరించారు. సెప్టెంబర్ చివరి నాటికి ఖరీఫ్ 2024-25 నుండి 5.44 ఎల్ఎంటిల సిఎంఆర్, రబీ 2024-25 నుండి 14.92 ఎల్ఎంటిల సిఎంఆర్ పంపిణీ చేయలేదని ఆయన అన్నారు దీని ఫలితంగా మిల్లర్లు కార్యకలాపాలను నిలిపివేయగా, పని లేకపోవడం వల్ల కార్మికులు రైస్ మిల్లులను వదిలి వెళ్ళాల్సి వచిందన్నారు. రాష్ట్రంలోని 22.61 ఎల్ఎంటిల మొత్తం ఎఫ్‌సిఐ నిల్వ సామర్థ్యంలో, 21.72 ఎల్ఎంటిలు ఇప్పటికే నిండి ఉన్నాయని, కేవలం 0.89 ఎల్ఎంటిలు మాత్రమే ఖాళీగా ఉన్నాయని తెలంగాణలోని ఎఫ్‌సిఐ గోడౌన్లు నిండిపోయాయి. దయచేసి గోడౌన్లను ఖాళీ చేయడానికి నెలకు కనీసం 300 ప్రత్యేక రేక్‌లను (రైళ్లు) ఇవ్వండి, తద్వారా తదుపరి పంటను సౌకర్యవంతంగా ఉంచుకోవచ్చునని ఆయన అన్నారు. అదనపు నిల్వ స్థలాన్ని లీజుకు ఇవ్వమని మేము ఎఫ్‌సిఐని కోరాం. అలాగే కెఎంఎస్ 2025-26 కోసం తెలంగాణ సేకరణ లక్ష్యాన్ని పెంచాలని కోరామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. 2025 సెప్టెంబర్ 1న జరిగిన ఆహార కార్యదర్శుల సమావేశంలో, భారత ప్రభుత్వం 2025 సెప్టెంబర్ 30 మరియు 2026 జూన్ 15 మధ్య 36 ఎల్ఎంటిల బియ్యం (53.73 ఎల్ఎంటిల వరికి సమానం) సేకరణకు ఆమోదం తెలిపిందని. అయితే, తెలంగాణ 148.30 ఎల్ఎంటిల వరి పంటను పండించగలదని అంచనా వేసిందని కానీ ఈ ఖరీఫ్ పంటలో మరో 10 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని కోరుతున్నామన్నారు. లక్ష్యాన్ని 80 లక్షల మెట్రిక్ టన్నుల వరికి సమానమైన 53.60 లక్షల మెట్రిక్ టన్నుల సేకరించాలని, లేకుంటే లక్షలాది మంది రైతులు ధాన్యం అమ్మకాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు' అని ఆయన అన్నారు. గత రబీ సీజన్‌లో తెలంగాణ 74 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించగా, కేంద్రం 53 లక్షల మెట్రిక్ టన్నులను మాత్రమే ఆమోదించింది. 'ఇప్పటికే సేకరించిన రబీ పంట నుండి మరో 10 లక్షల మెట్రిక్ టన్నులు తీసుకోవాలని, సేకరణ గడువును అక్టోబర్ 31 నుండి జనవరి 31, 2026 వరకు పొడిగించాలని కోరారు. అదనపు లిఫ్టింగ్, నిల్వను ఏర్పాటు చేయకపోతే, సజావుగా కొనుగోళ్లు జరగడం సాధ్యం కాదని మార్కెట్‌ను స్థిరీకరించడానికి, అమ్మకాల ఇబ్బందులను నివారించడానికి, రైతుల సంక్షేమాన్ని కాపాడటానికి డెలివరీ నిబంధనలను సవరించడం, నిల్వ స్థలాన్ని సృష్టించడం, కొనుగోళ్ల లక్ష్యాలను పెంచడం చాలా అవసరం అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.తెలంగాణ తన కేటాయించిన కొనుగోళ్ల లక్ష్యాలను నిరంతరం అధిగమించిందని 7,000 కంటే ఎక్కువ కొనుగోలు కేంద్రాలు, పటిష్టమైన మిల్లింగ్ సామర్థ్యం , రవాణా, నిల్వ మౌలిక సదుపాయాలను కేంద్రం మద్దతుతో కొనసాగుతోందన్నారు.

# దేశం గర్వపడేలా ఆడావు

(మొదటి పేజి తరువాయి)

ఆసియా కప్‌లో భారత్‌ను విజేతగా నిలపడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశం గర్వపడే ఇన్నింగ్స్ ఆడావని తిలక్ వర్మను రేవంత్ రెడ్డి అభినందించారు. క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్జ్) చైర్మెన్ శివసేనా రెడ్డి, శాట్జ్ ఎండీ సోనిబాలా దేవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### క్రీడాభివృద్ధిలో భాగం కావాలి

ఆసియా కప్ ఫైనల్లో ఎంతో ఒత్తిడిలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన తిలక్ వర్మ.. ఛేదనలో ఒత్తిడిని జయిస్తూ సాధించిన ఇన్నింగ్స్ విశేషాలను సీఎం రేవంత్ రెడ్డితో పంచుకున్నాడు. తెలంగాణ క్రీడాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా తిలక్ వర్మను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ' తెలంగాణను దేశంలో నం.1 స్పోర్ట్స్ హబ్‌గా రూపుదిద్దాలి. అందుకు ఇప్పటికే తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డును ఏర్పాటు చేశాం. క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన సూచనల చేయటంతో పాటు ఆలోచనలను స్పోర్ట్స్ హబ్‌తో పంచుకోవాలి. క్రీడాశాఖ మంత్రి శ్రీహరి మాజీ రంజీ క్రికెటర్. శాట్జ్ చైర్మెన్ యువజన నాయకుడు, ఔత్సాహిక క్రీడాకారుడు. స్పోర్ట్స్‌లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు యంగ్ టీమ్ పట్టుదలతో పని చేస్తోంది. ఈ ప్రయాణంలో నువ్వు కూడా భాగం కావాలి' అని తిలక్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### ఎన్నికల కోడ్ ఉందని..!

భారత జట్టు ఆసియా కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన తిలక్ వర్మకు రాష్ట్ర ప్రభుత్వం భారీ నగదు బహుమతితో పాటు గ్రూప్-1 స్థాయి ఉద్యోగం ప్రకటిస్తుందని అందరూ అనుకున్నారు. స్థానిక



సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌తో సోమవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో నగదు ప్రోత్సాహకం, ప్రభుత్వ ఉద్యోగంపై ఎటువంటి ప్రకటన చేయలేదని తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత తిలక్ వర్మకు నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రభుత్వ ఉద్యోగంపై సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

## ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన

## హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు

**హైదరాబాద్ /సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):** సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు



పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.

# వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు




**హుజురాబాద్/సెప్టెంబర్30 (జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామం లో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడి తల ప్రణవ్ బాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం దుర్గామాత సన్నిధిలో అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని కాసేపు గ్రామా ప్రజలతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకొని. కాసేపు భక్తులకు భోజనం వడ్డించారు.. అనంతరం దుర్గామాత కమిటీ సభ్యులు సభ్యులు బాబు ని శాలువాతో సన్మానం చేశారు. గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.

# హుజురాబాద్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరబోతుంది

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్/సెప్టెంబర్30 (జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లను 42% పెంచే ప్రతిపాదనను బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముందుకు తెచ్చారని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ విషయంలో తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు. రైతులకు న్యాయం చేయని కాంగ్రెస్ రైతులకు కనీసం యూరియా బస్తాలు అందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కే లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. రైతులు కేసీఆర్ హయాంలో సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ వచ్చాక నడిరోడ్డుపై నిలబెట్టారని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హుజురాబాద్‌లోని 107 గ్రామపంచాయతీలు, రెండు మున్సిపాలిటీల అభివృద్ధికి వందల కోట్ల రూపాయలు కేటాయించారని గుర్తు చేశారు. హుజురాబాద్ ప్రజలు చైతన్యవంతులు, ఏ పార్టీ హయాంలో అభివృద్ధి జరిగిందో వారికి బాగా తెలుసని అన్నారు.

రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున పోటీ చేసే అభ్యర్థికి తాను పూర్తిస్థాయి అండగా ఉంటానని స్పష్టం చేశారు. ముందస్తు ఎన్నికల కోసం మండలాల వారీగా సమన్వయ సమావేశాలు జరుగనున్నాయని తెలిపారు. హుజురాబాద్ గడ్డ బిఆర్ఎస్ పటిష్ట కంచు కోటగా కొనసాగుతుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో




**సత్తుపల్లి/సెప్టెంబర్30(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం జిల్లాలో అక్టోబర్ 31న జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఆరు మండలాల్లో జరుగుతాయని జిల్లా అధికారులు తెలిపారు కూసుమంచి 41 గ్రామపంచాయతీలు, 364 ఫ్ వార్డులు,తిరుమల పాలు 40 గ్రామపంచాయతీలు, 356 వార్డులు, ఖమ్మం రూరల్ 21 గ్రామపంచాయతీలు, 202 వార్డులు, ముదిగొండ 25 గ్రామపంచాయతీలు, 246 వార్డులు, నేలకొండపల్లి 32 గ్రామపంచాయతీలు, 300 వార్డులు, కామేపల్లి 24 గ్రామపంచాయతీలు 218 వార్డులు, మొత్తం 183 గ్రామపంచాయతీలు 1686 వార్డులకు ఎన్నికలు మొదటి విడతలో జరగనున్నాయి.

**రెండో విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే మండలాలు:**
ఖమ్మం జిల్లాలో నవంబర్ 4న జరిగే రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఏడు మండలాల్లో జరుగుతాయని అధికారులు తెలిపారు ఏనుకూరు 21 గ్రామపంచాయతీలు 216 వార్డులు, తల్లాడ 27 గ్రామపంచాయతీలు 252 వార్డులు, కల్లూరు 23 గ్రామపంచాయతీలు 214 వార్డులు, పెనుబల్లి 33 గ్రామపంచాయతీలు 298 వార్డులు, సత్తుపల్లి 21 గ్రామపంచాయతీలు 208 వార్డులు, వేంసూరు 26 గ్రామపంచాయతీలు 244 వార్డులు, సింగరేణి 41 గ్రామపంచాయతీలు 356 వార్డులు, మొత్తం 196 గ్రామపంచాయతీలు, 1788 వార్డులకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి.

మూడో విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే మండలాలు
ఖమ్మం జిల్లాలో నవంబర్ 8న జరిగే మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఏడు మండలాల్లో జరుగుతాయని అధికారులు తెలిపారు. రఘునాథపాలెం 37 గ్రామపంచాయతీలు 308 వార్డులు, కొనిజర్ల 27 గ్రామపంచాయతీలు 254 వార్డులు, వైరా 22 గ్రామపంచాయతీలు 200 వార్డులు, ఎర్రుపాలెం 31గ్రామ పంచాయతీలు 284 వార్డులు, మధిర 27 గ్రామపంచాయతీలు 236 వార్డులు, బోనకల్ 22 గ్రామపంచాయతీలు 210 వార్డులు, చింతకాని 26 గ్రామపంచాయతీలు 248 వార్డులు, మొత్తం 192 గ్రామపంచాయతీలు, 1740 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి.

# రెండు విడతలలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరిగే మండలాలు




**సత్తుపల్లి/సెప్టెంబర్ 30(జర్నలిస్ట్ వార్త):**
మొదటి విడతలో ఖమ్మం జిల్లాలో జరిగే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల వివరాలను అధికారులు ప్రకటించారు. జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాల వారీగా కామేపల్లి మండలం 12, బోనకల్ 13, చింతకాని 14, మధిర 12, ముదిగొండ 17, ఎర్రుపాలెం 14, ఖమ్మం రూరల్ మండలం 14, కూసుమంచి 17, నేలకొండపల్లి 18, తిరుమల పాలెం 18, మొత్తం 10 జడ్పిటిసి, 149 ఎంపీటీసి స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు.

**రెండో విడతలో ఎన్నికలు జరిగే మండలాలు ఇవే:**
ఖమ్మం జిల్లాలో రెండో విడతలు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు జరిగే మండలాల వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం 13, కొనిజర్ల 15, సింగరేణి 16, వైరా 10, ఏన్కూరు 10, కల్లూరు 13, తల్లాడ 16, పెనుబల్లి 15, సత్తుపల్లి 13, వేంసూరు 13, మొత్తం పది స్థానాల్లో జడ్పిటిసి, 134 స్థానాల్లో ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు.

# ఎమ్మార్వోకు స్వాగతం చెప్పిన తల్లాడ గోల్డ్ షాప్ అసోసియేషన్


## - శాలువా కప్పి ఘనంగా సన్మానించిన గోల్డ్ షాప్ యజమానులు...



**తల్లాడ/సెప్టెంబర్30(జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం చెప్పిన తల్లాడ గోల్డ్ షాప్ అసోసియేషన్. ఆమేరకు మంగళవారం ఉదయం తల్లాడ పట్టణానికి చెందిన పలువురు గోల్డ్ షాప్ యజమానులు నూతనంగా తల్లాడ మండలానికి బదిలీపై వచ్చిన ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి ఘనంగా సత్కరించి స్వాగతం చెప్పారు. తల్లాడ మండల ప్రజలకు మీ అపారమైన సేవలు అందించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరమైన సంక్షేమ ఫలాలు అందించి ప్రజల మన్నలను పొందుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత గోల్డ్ షాప్ అసోసియేషన్ తల్లాడ మండల అధ్యక్షులు రాయల గోవిందరావు, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు శేషభూషణం కుమారుడు బాసోజు చంద్రశేఖరరావు, గోల్డ్ షాప్ యజమానులు ఎర్రి నరసింహారావు, శ్రీనివాసరావు తదితరులు ఎమ్మార్వో ను సన్మానించిన వారిలో ఉన్నారు.

# 4 తేదీ నుండి నర్సంపేటలో కాటమయ్య ఉత్సవాలు

## గోప జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్




**నర్సంపేట/సెప్టెంబర్30(జర్నలిస్ట్ వార్త):**
నర్సంపేట పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ కుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠ మహేశ్వర స్వామి, సురమాంబ దేవి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, జమదగ్ని పండుగ సందర్భంగా నిర్వహించబోయే వివిధ కార్యక్రమాలకు గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(గోపా) నరంపేట పట్టణ సభ్యులందరూ తప్పకుండా హాజరు అయ్యి విజయవంతం చేయగలని కోరారు.

**ఆహ్వానం... కార్యక్రమాల వివరాలు**
తేది: 04-10-2015: శనివారం రోజున గ్రామ దేవతల పూజ, సురమాంబ దేవి నాటకం, కంఠ స్వామి పూజ
తేది:05-10-2015: ఆదివారం రోజున జలాభిశేకం పూజా కార్యక్రమాలు
తేది:06-10-2015:సోమవారం రోజున బోనాలు, కంఠ మహేశ్వర స్వామి కళ్యాణం, మత్త గొలుపుట, గావు పట్టుట, బలి వేయుట, పట్నం వేయుట ఎల్లమ్మ వేషధారణ

# సన్మార్గంలో నడవాలంటే దైవభక్తి తప్పనిసరి

## - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**రాయపర్తి/సెప్టెంబర్ 30(జర్నలిస్ట్ వార్త):** సన్మార్గంలో నడవాలంటే ప్రతి ఒక్కరికి దైవభక్తి తప్పనిసరి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని కొండూరు గ్రామంలోని దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అనంతరం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలోని దుర్గమాత నవరాత్రి ఉత్సవాలలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,లెతాకుల రంగా రెడ్డి,బద్ధం వేణుగోపాల్ రెడ్డి,గజవెల్లి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్, పూలేల స్ఫూర్తితో ముందుకు సాగాలి

## తెలుగు రాష్ట్రాల్లో గ్రంథాలయాలు, విద్యాభివృద్ధికి కృషి చేయాలి




**నర్సంపేట/సెప్టెంబర్30 (జర్నలిస్ట్ వార్త):** అంబేద్కర్, పూలేల స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉద్యమకర్త, కవి కాసుల రవికుమార్ శోభారాణి దంపతులు తెలిపారు. మంగళవారం
తెలుగు రాష్ట్రాల్లో గ్రంథాలయాలు, విద్యాభివృద్ధికి కృషి చేయాలి గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా దేశవ్యాప్తంగా మహనీయులు నడిచిన ప్రాంతాలను సందర్శిస్తూ అక్షరాల వ్యాప్తికై, గ్రంథాలయాల అభివృద్ధికై నినదిస్తూ ముందుకు సాగుతున్నట్లు లీడ్ గ్రంథాలయం వ్యవస్థాపకులు, ప్రముఖ గ్రంథాలయ ఉద్యమకర్త, కవి కాసుల రవికుమార్ శోభారాణి దంపతులు తెలిపారు. ముంబాయిలోని బాబాసాహెబ్ అంబేద్కర్ స్మారక స్తూపం చైత్య భూమి, బాబాసాహెబ్ నివాస స్థలం రాజగృహ, పూణేలోని మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేల స్మారక స్థలాలను సందర్శించి వారికి నివాళి అర్పించారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేస్తామని పేద విద్యార్థుల చదువులకు, గ్రంథాలయ ఉద్యమ వ్యాప్తికి తమ శాయశక్తులా ప్రయత్నిస్తామని కాసుల రవికుమార్ తెలిపారు.

# దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం



**ఖమ్మం/సెప్టెంబర్30(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం టౌన్. 59 వ డివిజన్. కనకదుర్గ ఉత్సవ కమిటీ. విగ్రహ ప్రతిష్ట. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కుమ్మరి రామకృష్ణ. కమిటీ సభ్యులు. ఉదయ్. గోపి. అంజి. కిరణ్. చింటూ. పాష. మున్నా. ఉమేష్. కార్యక్రమంలో. 59 వ డివిజన్. అన్నదాత. కాంగ్రెస్ పార్టీ నాయకులు. చల్ల కృష్ణ. పార్టీ ముఖ్య అతిథులు. పాల్గొని. అన్నదాన పనిపాక రామకృష్ణ, కమిటీ మెంబర్లు అమ్మవారు భక్తులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి



**రాయపర్తి/సెప్టెంబర్ 30(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి అంజయ్య కాలుకు గాయమై హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మంగళవారం బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,కోలనుపల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి, మాజి సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య తో లైన్మెన్ జలెందర్ రెడ్డి మృతి

## సంతాపం తెలిపిన విద్యుత్ 327 యూనియన్

**స్టేషన్ ఘన్పూర్,సెప్టెంబరు 30 (జర్నలిస్ట్ వార్త) :** గత కొన్ని రోజుల నుండి అనారోగ్యం బారినపడి హైదరాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో టిజిఎన్పి డిసిఎల్ బచ్చన్నపేట లైన్మెన్ మెతుకు జలెందర్ రెడ్డి చికిత్స పొందుతూ మృతిచెందడం జరిగింది.గతంలో స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని ఇప్పగూడెం లైన్మెన్ గా సేవలు అందిస్తూనే అటు విద్యుత్ ఉద్యోగుల ఐఎన్టియుసి 327యూనియన్లో డివిజన్ సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ గా బాధ్యతలుచేపట్టి ఎన్నోసమస్యలు పరిష్కరించి కార్మికులతో సన్నిహితంగా ఉంటూ ఎల్లప్పుడూ అందుబాటులోఉండే నాయకునిగామంచి పేరు సంపాదించిన నాయకుడు మెతుకు జలెందర్ రెడ్డి అని కొనియాడారు. ఈమధ్య అనారోగ్యం బారినపడి కోలుకోలేక పోయారు. గత కొన్ని రోజుల నుండి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. సిద్దిపేట జిల్లా దూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామానికి చెందినఅతను చేర్యాలలో నివాసం ఏర్పరచుకొని ఉంటున్నారు. ఐఎన్టియుసి 327రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ నీలం ఐలేష్,



రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు బాతోజు వేరాంజనేయులు, ఘనపూర్ డివిజన్ నాయకులు రవీందర్ రెడ్డి,యాదగిరి,రాజ్ కుమార్,విజయ్ కుమార్,ఫయాజ్ తదితరులు ప్రఘాడ సంతాపం తెలిపారువీరనారి చిట్యాల ఐలమ్మ మహిళలకు ఆదర్శమని ఆమె ఆశయాలను మహిళా లోకం ముందుకు తీసుకెళ్లాలని కొడవటూరు రజక సంఘం నాయకులు మిమలాపురం ఎల్లయ్య అన్నారు. శుక్రవారం గ్రామంలో ఐలమ్మ 136 వ జయంతి వేడుకలు గ్రామ రజక వృత్తిదారుల సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వ్యక్తులు విముక్తి కోసం పోరాడిన ఘనత చిట్యాల ఐలమ్మ కు ఘనత దక్కింది అట్లాగే ఆనాడు వ్యవసాయం చేసి నాలుగు ఎకరాల పొలంలో పంట వేసినది దానికి విసునూరు రామచంద్రారెడ్డి గూండాలను పంపించి వ్యవసాయం వారిని నాశనం చేసేందుకు రామచంద్రారెడ్డి తన గుండాల ను ఐలమ్మ పొలానికి పంపించి నాడు దానికి అనుగుణంగా చిట్యాల ఐలమ్మ నడుము నడుము బిగించి వేట గొడవలతో ఎదురు తిరిగి గుండాల ను తరిమి కొట్టింది అట్టి వీరవనితకుఅన్నారు. ఈ కార్యక్రమంలో మినులా పురం జలంధర్, కనకయ్య, కిషోర్,అశోక్ , నరేష్, శ్రీధర్ , సంపత్, శివకుమార్,రాజు, బుచ్చమ్మ, అనిల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్30 (జర్నలిస్ట్ వార్త) :** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధ న పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు– కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపిం చుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్,మహేష్, కృష్ణ ఆలయ ధర్మకర్తలమండలిసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాటికొండలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త) :**
మండలంలోని తాటికొండ గ్రామంలో దుర్గాష్టమి సంద ర్భంగా మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వాగు వద్ద తెలంగాణ ప్రత్యేక పండుగ తెలుగింటి ఆడపడుచులు జరుపుకు నే సద్దుల బతుకమ్మ సంబరాలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగు రంగుల పూలతో త్రికోణా కారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లతో వలయంగాతిరుగుతూ బతు కమ్మ పాటలు పాడారు.బతుకమ్మ ఆట ఆడినతర్వాత మహిళలు తెచ్చుకున్న పిండి పదార్థాలు రవ్వ లడ్డులు ఒకరికొకరుఇచ్చుకుంటూ బతుకమ్మసంబరాలు ఘనం గా జరుపుకున్నారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలి పువ్వు బతుకమ్మ,సద్దుల బతుకమ్మ ఇలా దేని ప్రత్యేక త దానిదే,తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మ లను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తా రు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగఅని మహిళలు దేవాలయాల వద్ద, చెరువు కట్టల వద్ద భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలుఆడి సంబరాలుఘనంగా జరుపుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగేలా గ్రామ పంచా యతీ అధికారులు, పోలీసులు, విద్యుత్ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకుంటారు.

# 9వ రోజు శ్రీ దుర్గాదేవి అవతారంలో అమ్మవారు

**స్టేషన్ ఘన్పూర్/ సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త) :**
మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా తొమ్మిదవ రోజు మంగ ళవారం రోజున శ్రీ దుర్గాదేవి అవతరంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచా మృత అభిషేకం, నిత్యహోమం, నిత్య పూర్ణాహుతి, కుంకు మార్చన,తదితరపూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.ఈకార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని



తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు,దేవలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భవాని మాల దీక్ష తీసుకున్న సభ్యులు, భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ కి సహాయం చేసిన వ్యక్తి కి సన్మానం

**బయ్యారం/సెప్టెంబర్ 30(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ కి ఎన్నోసార్లు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న బయ్యారం మండల కేంద్రానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్ బెంగుళూరులో కెమిస్ట్రీ లెక్చరర్ గా పని చేస్తు పలు స్వచ్చంద సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తుంటారు.ఈ సందర్భంగా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ కి వారికీ చేసిన సహాయం గుర్తుగా సెప్టెంబర్ 5న జరిగిన గురు పూజోత్సవం కార్యక్రమానికి రాకపోవటంతో మంగళవారం శ్రీనివాస్ కు



సన్మానం చేసి శాలువా కప్పి, జ్ఞాపికను ఇస్తూ సత్కరించారు.ప్రైవేట్ టీచర్స్ యూనియన్ కి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

# కులం ,మతం , పార్టీ లు వేరైనా

# మనమంతా భరతమాత ముద్దుబిడ్డలం

**బయ్యారం/సెప్టెంబర్ 30( జర్నలిస్ట్ వార్త):** కులం ,మతం, పార్టీలు వేరైనా మనమంతా భారతీయులం, మన దేశంలో మన స్వదేశి స్వాభిమానాన్ని చాటాలని ఆర్ ఎస్ ఎస్ తెలంగాణ ప్రాంత సీనియర్ సంచాలకులు రాంప్రసాద్ అన్నారు. మంగళవారం ఆర్ఎస్ఎస్ శత దినోత్సవంను పురస్కరించుకొని, మండల కేంద్రంలోని రామాలయం నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా, గాంధీ సెంటర్ నుండి రామాలయం వీధి వరకు బయ్యారం ఆర్ఎస్ఎస్ సీనియర్ సంచాలకులు నాయిని ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ రాంప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎన్నో విచ్ఛిన్నకర శక్తులు ఉన్న హిందూ బంధువులు సంఘటితమై స్వదేశ అభిమానాన్ని చాటారని అన్నారు. 1925లో హెగ్డే ఆర్ఎస్ఎస్ సంఘాన్ని స్థాపించి దేశం నలుమూలల విస్తరింప చేశారని , దేశంలో మత ,కుల ప్రాంతీయ పార్టీలు



విద్వేషాలు రెచ్చగొట్టినా చెక్కు చెదరలేదని, మనమంతా భారతీయులమనే సంఘటితంగా పోరాట చేయడం వలన, మన భారతదేశం ఐక్యంగా ఉందని గుర్తు చేశారు.ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా,భారత మాత, ఆర్ ఎస్ ఎస్ కర్త హెగ్డే చిత్రం పాఠం వద్ద ఆయుధ పూజ ,జమ్మి పూజలు నిర్వహించారు.ఆర్ఎస్ఎస్ జెండా ఎగురవేశారు.ధ్వజారోహణం చేసీ నమస్తే సదా



వత్సలే...గీతాన్ని ఆలపించారు. వన్నం రామారావు భారత జాతీయ సమైక్యతకు, హిందూ సంఘటితం , సాంస్కృతికి సంబంధించిన గీతాన్ని ఆలపించి ఉత్తేజ పరిచారు.ఈ కార్యక్రమంలో బయ్యారం గార్ల ఇల్లెందు ఆర్ఎస్ఎస్ ఇన్చార్జి భూక్యా రాంబాబు, గ్రామ ఆర్ ఎస్ ఎస్ సంచాలకులు బిజ్జ కనకయ్య ,గోపాల్ ,పృద్వి ఇస్కాన్ ,భూక్యా రాజు, వెంకన్న మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# కోదండరామ దేవాలయంలో అన్నదానం

**బయ్యారం/ సెప్టెంబర్ 30(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు మంగళవారం అమ్మవారు దుర్గదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు మాట్లాడుతూ దుర్గదేవి అమ్మవారిని పూజించడంతో సకల సుఖాలు సంక్రమిస్తాయని,అమ్మవారి కృపతో అష్టఐశ్వర్యాలు సంక్రమిస్తాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం శ్రీ కోదండరామ దేవాలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో



అన్నదానం,ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమాన్ని
గార్ల బయ్యారం సీఐ రవికుమార్,ఎస్ఐ తిరుపతి,ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి,సెక్రటరీ కొల్లా వెంకటేశ్వరావు,ఉత్సవ కమిటీ సభ్యులు,అన్నదాన వితరణ దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో బెల్టు దుకాణాల

# దందా బహిర్గతం

## మద్యం మత్తులో జోగుతున్న గ్రామాలు


## ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న ప్రజలు




**పర్వతగిరి/సెప్టెంబర్30(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండల పరిధిలో మద్యం బెల్టు దుకాణాలు అడ్డం లేకుండా నడుస్తున్నాయి. కోడి కూయక ముందే కోటర్ సీసాలు తెరిచి మత్తులో మునిగిపోతున్న దృశ్యాలు అనేక గ్రామాల్లో కనిపిస్తున్నాయి. విద్యాసంస్థల సమీపంలోనూ, కిరాణా షాపుల్లోనూ బెల్టు షాపులు నడుస్తుండటంపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయాలు, పాఠశాలలు, బజార్లు అనే తేడా లేకుండా



మద్యం సులభంగా దొరుకుతుండటంతో పల్లెల్లో మద్యం మత్తు పెరిగిపోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు వైన్స్ షాపుల నుంచి బెల్టు దుకాణాలకు మద్యం సరఫరా జరుగుతున్నా, ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్టోబర్ 2న విజయదశమి పండుగ రానుండటంతో బెల్టు షాపుల సంఖ్య మరింత పెరిగిందని ప్రజలు



మండిపడుతున్నారు.ఒక్కో బెల్టు షాప్ నుంచి ఎక్సైజ్ సిబ్బందికి మామూళ్లు వెళ్తున్నందువల్లే ఈ దందా ఆగటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా వసూలు చేసి సామాన్యుల జేబులకు చిల్లులు పెడుతున్న నిర్వాహకులపై ఎవరూ చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు నిలదీస్తున్నారు. మద్యం మత్తులో యువకులు గొడవలు, దాడులు, హత్యలకు తెగబడుతున్నారని, ఈ పరిణామాలను ఎక్సైజ్ శాఖ సీరియస్‌గా తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా మామూళ్ల మత్తు నుండి బయటకొచ్చి అధికారులు బెల్టు దుకాణాల దందాను అరికట్టాలని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రామ ఎన్నికల సమీకరణలు

**హనుమకొండ బ్యూరో/సెప్టెంబర్ 30(జర్నలిస్ట్ వార్త):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే రాజకీయ వాతావరణం వేడెక్కిపోయింది. పల్లెలన్నీ ఎన్నికల చర్చలతో కిక్కిరిసిపోయాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ప్రధాన పోటీదారులుగా రంగంలోకి దిగగా, వామపక్ష పార్టీలు, స్థానిక స్వతంత్ర శక్తులు కూడా తమ స్థానాన్ని సంపాదించుకోవడానికి సిద్ధమవుతున్నాయి. ఈ ఎన్నికలు కేవలం గ్రామస్థాయిలో మాత్రమే కాకుండా జిల్లాలోని భవిష్యత్ రాజకీయ దిశను నిర్దేశించబోతున్నాయి.

### కాంగ్రెస్ స్థితి

కాంగ్రెస్ పార్టీకి వరంగల్ జిల్లాలో చారిత్రక ఓటు బ్యాంకు ఉంది. ముఖ్యంగా పల్లెప్రాంతాల్లో ఈ పార్టీకి విశేష మద్దతు లభించేది. రాష్ట్రంలో అధికారంలోకి రావడం, రైతు సమస్యల పరిష్కారానికి హామీలు ఇవ్వడం, పాత బలగాలు తిరిగి చురుకవడం కాంగ్రెస్‌కు ఊపునిస్తుందని నేతలు విశ్వసిస్తున్నారు. అయితే అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్త తీసుకోకపోతే వర్గపోరాటం ఇబ్బందులు కలిగించే ప్రమాదం ఉంది.

### బిఆర్ఎస్ స్థితి

గతంలో దశాబ్దం పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్, వరంగల్ జిల్లాలో బలమైన కేడర్‌ను నిర్మించుకుంది. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు తమకు మద్దతుగా మారతాయని బిఆర్ఎస్ భావిస్తోంది. అయితే అధికారాన్ని కోల్పోవడంతో కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గిందన్న విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా నాయకుల మధ్య సమన్వయం లోపం కూడా పార్టీకి సవాలుగా మారింది.

### బిజెపి అవకాశాలు

ఇటీవలి కాలంలో బిజెపి గ్రామాల్లో తన పట్టు పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. కేంద్ర పథకాల ప్రయోజనాలు, హిందుత్వ రాజకీయాలు, యువతలో పెరుగుతున్న ఆకర్షణ బిజెపికి ఊపునిచ్చాయి. కానీ గ్రామ స్థాయి కేడర్ బలహీనత, సరైన అభ్యర్థుల లభ్యత లోపం ప్రధాన సమస్యగా మారవచ్చు. అయినప్పటికీ కొన్ని గ్రామాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా నిలిచే అవకాశం బిజెపికి ఉంది.

### సిపిఐ, సిపిఎం పరిస్థితి

ఒకప్పుడు వరంగల్ జిల్లాలో బలమైన ఆధారం కలిగిన వామపక్షాలు (సిపిఐ, సిపిఎం) ఇప్పుడు పరిమిత స్థాయిలోనే ప్రభావం చూపుతున్నాయి. రైతు, కూలీ సమస్యలపై పోరాటాలు చేసిన చరిత్ర ఉన్నప్పటికీ ప్రస్తుతం కేడర్ బలహీనత, ఆర్థిక ఇబ్బందులు, యువతలో ఆకర్షణ తగ్గడం వీరి బలహీనతలుగా మారాయి. అయినప్పటికీ కొన్ని గ్రామాల్లో స్వతంత్ర అభ్యర్థులను గెలిపించే స్థాయిలో వామపక్ష ప్రభావం మిగిలే ఉంది. ముఖ్యంగా స్థానిక అభ్యర్థుల బలం ఉన్న చోట "కింగ్ మేకర్" పాత్ర పోషించే అవకాశం ఉంది.

### తుది విశ్లేషణ

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈసారి ఎన్నికలు కాంగ్రెస్ పునరుజ్జీవనాన్ని నిరూపిస్తాయా? బిఆర్ఎస్ తన పాత ఆధిపత్యాన్ని కాపాడుకుంటుందా? లేక బిజెపి కొత్త శక్తిగా పల్లెల్లో పట్టు సాధిస్తుందా? అనే ప్రశ్నలపై దృష్టి కేంద్రీకృతమైంది. ప్రజల సమస్యల పరిష్కారం, అభ్యర్థుల ఎంపిక, వర్గపోరాటాలుఈ మూడే చివరికి విజేతను నిర్ణయించబోతున్నాయి. రాబోయే ఈ ఎన్నికలు జిల్లాలోని భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు స్పష్టతనిస్తాయనడంలో సందేహం లేదు.



సీనియర్ జర్నలిస్ట్
లెనిన్ సుధాకర్

## చౌటపల్లి రైతుల ఆవేదన

### యూరియా బస్తాల పంపిణీలో అవకతవకలు




**పర్వతగిరి/సెప్టెంబర్30(జర్నలిస్ట్ వార్త):**చౌటపల్లి గ్రామ రైతులు యూరియా కోసం అలమటిస్తున్నారు. సొసైటీ ద్వారా జరుగుతున్న పంపిణీలో అవకతవకలతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారంఎన్ని లోడ్లు వచ్చినా ఒక్క లారీని కూడా పూర్తిగా చౌటపల్లికి కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు ఒక లోడు పంపించి అందులో సగం బస్తాలు మాత్రమే కేటాయిస్తున్నారని ఆరోపించారు. కాగా ఏనుగల్లు, కొంకపాక గ్రామాలకు మాత్రం పూర్తిస్థాయిలో యూరియా సరఫరా జరుగుతోందని రైతులు మండిపడ్డారు.ఈ పరిస్థితిని తట్టుకోలేక చౌటపల్లి సొసైటీ ఎదుట రైతులు ధర్నాకు దిగారు. తక్షణమే సమానంగా యూరియా బస్తాలు కేటాయించాలని, లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు

## సిద్ధిధాత్రి అలంకారంలో భక్తులకు దర్శనం

**ఐనవోలు/సెప్టెంబర్30(జర్నలిస్ట్ వార్త):**
ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఆవరణలో గల శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా మంగళవారం తొమ్మిదవ రోజు అమ్మ వారు సిద్ధిధాత్రి అలంకారంలో భక్తులకు దర్శనం మిచ్చారు. శ్రీ చక్రార్చన, నిత్యాహ్నికము కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కమ్మగాని ప్రభాకర్ గౌడ్,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ,విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్, మధు శర్మ,శ్రీనివాస్, నరేష్ శర్మ, దేవేందర్ భక్తులు అర్చక సిబ్బంది ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ తెలిపారు.



## దుర్గమ్మగా వరంగల్ భద్రకాళి



**వరంగల్, /సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):**ఎ): వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి అర్చకులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని మహాదుర్గ అలంకరణలో సుందరంగా అలంకరించారు. సింహవాహనంపై కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి వచ్చారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతోంది. భక్తులు భారీగా రావడంతో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశారు.

## దుర్గాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ

### వర్షంలోనూ దర్శనానికి క్యూ కట్టిన భక్తులు

విజయవాడ, **/సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):**
విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వర్షం కారణంగా విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులు కాస్త ఇబ్బంది పడ్డారు. ఉచిత దర్శనం క్యూ లైన్‌లో వస్తున్న భక్తులు వానలో తడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దుర్గాష్టమి సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురిసింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా క్యూ లైన్లలో భక్తులు బారులు తీరారు. వర్షం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## చిన్న కంట్రాక్టర్లకు దసరా కానుక

### 5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థిక శాఖ నిర్ణయం


అమరావతి**/సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. వీరికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించారు. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ది చేకూరనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల పక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దర్గా పరిసరాల్లో చెత్త, గడ్డి

### - భక్తులకు ఇబ్బందులు



**పర్వతగిరి/సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా అన్నారం షరీఫ్‌లో యాకుబ్ శవాలి బాబా దర్గా ఆవరణలో పరిశుభ్రత లోపం కారణంగా భక్తులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మజిత్ పక్కన, జెండ్రేటర్ రూమ్ వెనకాల చెత్త చెదారం బాగా పేరుకుపోయి ఉండటంతో పాటు చెట్లు, గడ్డి అధికంగా పెరిగాయి. దీనివల్ల పాములు, తేళ్లు, దోమలు నివాసముండే పరిస్థితి ఏర్పడింది. అంతేకాక, దుర్వాసనతో చుట్టుపక్కల వాతావరణం దుర్భరంగా మారింది.నమాజ్ చేసుకునే సమయాల్లో ముస్లిం సోదరులు ఇబ్బందులు పడుతుండగా, దర్గా పక్కనే భక్తులు స్నానం చేసే మెట్ల వద్ద కొందరు మలమూత్రాలు విసర్జించడం వల్ల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెత్త తొలగించాలనీ, చెట్లను కోయాలని, పరిశుభ్రత కోసం చర్యలు తీసుకోవాలని పలుమార్లు సంబంధిత సూపరింటెండెంట్, ఇన్‌స్పెక్టర్‌కు సమాచారం అందజేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు.దర్గా ఆవరణ పరిశుద్ధత, పరిశుభ్రత, త్రాగునీటి సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుని అధికారులు స్పందించాలని అన్నారం గ్రామ భక్తులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.అన్నారం షరీఫ్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు అబర్ల రాజ్‌కుమార్ కూడా ఈ విషయంపై అధికారులను గట్టిగా అడిగారు.



## 5వ తేదీలోగా అభ్యర్థుల జాబితా

హైదరాబాద్ **:/సెప్టెంబర్ 30 (జర్నలిస్ట్ వార్త):**
స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోరాదని, ప్రతిష్టాత్మకంగా తీసుకుని మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితా సిద్ధం చేయడంతోనే సరిపోదని వారిని గెలిపించే బాధ్యతనూ తీసుకోవాలని అన్నారు. మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసం నుంచి మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో పిసిసి చీఫ్ బి.మహేష్ కుమార్ గౌడ్ తదితరులు ముఖ్యమంత్రితో మాట్లాడారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మంత్రులపై బాధ్యత పెట్టారు. ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసేందుకు ఒక్కో జెడ్పిటిసి స్థానానికి ముగ్గురి పేర్లతో జాబితా సిద్ధం చేసి, అక్టోబర్ ఐదవ తేదీలోగా పిసిసి చీఫ్‌కు అందజేయాలని ఆ యన సూచించారు.తమిళనాడు తరహాలోనే తెలంగాణాలోనూ



బిసి రిజర్వేషన్లు అమలవుతాయని బిసి నేతలు స్పష్టం చేశారు. రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులు మూడు నెలలకు మించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసుకోవచ్చని తమిళనాడులో ఇటీవల కోర్టు తీర్పు ఉన్న నేపథ్యంలో తెలంగాణలో కూడా అదే తరహాలో రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. మంత్రి పొన్నం నివాసంలో బిసి నేతల కీలక సమావేశం మంగళవారం జరిగింది. రిజర్వేషన్ల కేసులో ఇంప్లీడ్ కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సీనియర్ నాయకులు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మినరల్స్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై వీరంతా చర్చించారు. అలాగే న్యాయపరమైన అంశాల్లో రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్ళాలో కూడా సమావేశంలో చర్చించారు. ఈ నెల 8న కోర్టులో రిజర్వేషన్ల అంశంపై గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళు_న్నామని స్పష్టం చేశారు.